## నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

నిందితులను చూపిస్తున్న పోలీస్‌లు, ఏవో

భీమారం, జూన్ 15 : భీమారం మండల కేంద్రంతో పాటు పోలంపల్లిలో నకిలీ పత్తి విత్తనాలు పట్టుకుని పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ కే. శ్వేత తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భీమారం మండలంలోని పోలంపల్లిలో ఆదివారం ఉదయం ఆరు గంటలకు నమ్మదగిన సమచారం మేరకు పోలీసులు వెళ్లగా గమనించిన భీమారం గ్రామానికి చెందిన రేషవేణి సత్య నారాయణ పాలిథిన్ కవర్‌ను వదిలేసి పారి పోతుండగా పట్టుకున్నారు. పోలీస్‌లు విచా రణ చేయగా భీమారం గ్రామానికి చెందిన గుడిమల్ల శ్రీనివాస్ వద్ద నకిలీ పత్తి విత్త నాలు తీసుకున్నట్లు చెప్పాడు. భీమారం శివారు ప్రాంతంలో బాల్క సుమన్ రోడ్డులో అన్నవేణి నర్సయ్య వద్ద నకిలీ పత్తి విత్త నాలు పట్టుకున్నట్లు వారు తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారులకు సమచారం అందించగా గ్లైఫోసిడ్ విత్తనా లుగా గుర్తించినట్లు ఎస్ఐ తెలిపారు. ఇరు వురి దగ్గర నుంచి మూడు కిలోన్నర పత్తి విత్తనాలు పట్టుకోగా వాటి విలువ రూ. 7 వేలు ఉంటుందని తెలిపారు.

## ఆర్టీసీ బస్సులో తరలిస్తుండగా..

పట్టుబడ్డ నిందితుడితో పోలీసులు

వాంకిడి, జూన్ 15 : వాంకిడి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్నట్లు వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ తెలి పారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం వాంకిడి ఆర్టీఏ చెక్‌పోస్ట్ వద్ద వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ పోలీస్ సిబ్బందితో కలిసి వాహ నాలు తనిఖీలు చేస్తుండగా మహారాష్ట్ర వైపు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సును తనిఖీ చేయగా అనుమానాస్పదంగా కనిపించిన సంచిని తనిఖీ చేయగా అందులో 7 కిలోల నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లు గుర్తించి పట్టు కున్నారు. వాటిని తరలిస్తున్న వ్యక్తి మహారా ష్ట్రకు చెందిన పల్లపు వినోద్‌గా పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. మండల వ్యవ సాయ అధికారి పర్యవేక్షణలో పంచనామా నిర్వహించారు. విత్తనాల విలువ సుమారు రూ.20 వేల వరకు ఉంటుందని తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రశాంత్ వివరిం చారు. ఈ తనిఖీలో వాంకిడి ఏఎస్ఐ పోశెట్టి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైలు నుంచి జారి పడి ఇద్దరు మృతి

బెల్లంపల్లి, జూన్ 15: బెల్లంపల్లి–రేచిని రైల్వే స్టేషన్ల నడుమ గుర్తు తెలియని రైలు నుంచి ఇద్దరు వ్యక్తులు ప్రమాదవశాత్తు జారి పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు మంచిర్యాల రైల్వే ఎస్సై మహేందర్ తెలిపారు. మృతుల్లో ఒకరి వయస్సు 40 నుంచి 45 సంవత్స రాలు ఉంటుందని పేర్కొన్నారు. కుడి, ఎడమ చేతి పైన పచ్చ బొట్లు ఉన్నాయని తెలిపారు. మరో వ్యక్తి వయస్సు 25 నుంచి 30 సంవత్సరాల వయస్సు ఉండగా ఎడమ చేతిపైన పచ్చ బొట్టు ఉందని చెప్పారు. నాగ పూర్ నుంచి కాచిగూడ రైల్వేస్టేషన్‌కు టికెట్ కలిగి ఉన్నారని పేర్కొన్నారు. ఇద్దరు ముస్లిం వ్యక్తులుగా అనుమానిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

## దాడి కేసులో ఇద్దరు రిమాండ్

పెంచికల్ పేట్, జూన్ 15: వ్యక్తిపై దాడి చేసిన కేసులో ఇద్దరిని రిమాండ్ తరలిం చారు. ఎస్ఐ కొమురయ్య తెలిపిన వివరాల ప్రకారం ఎల్కపల్లికి చెందిన రాచకొండ కృష్ణ అనే వ్యక్తి దారివెంట వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన ఘనపురం వాసుదేవ్, ఘనపురం రాజ్‌కుమార్ పాతకక్షల నేప థ్యంలో శనివారం సాయంత్రం ఒక్కసారిగా దాడి చేయడంతో తలపైన, దవడపైన బల మైన గాయాలయ్యాయి. బాధితుడి రాచ కొండ కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వాసుదేవ్, రాజ్ కుమార్ రిమాండ్ తరలించారు.

## ముగిసిన క్రికెట్ పోటీలు

తాండూర్, జూన్ 15 : మండలంలోని మాదారంటౌన్‌షిప్ లాల్ బహుదూర్ స్టేడి యంలో మాజీ ఎంపీటీసీ సూరం రవీందర్ రెడ్డి సహకారంతో ఎంసీసీ క్రికెట్ క్లబ్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న అండర్–20 క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. విన్నర్‌గా నిలిచిన గంపలపల్లి జట్టుకు మొదటి బహుమతి రూ.10 వేలు షీల్డు, రన్నర్‌గా నిలిచిన మాదారం జట్టుకు ద్వితీయ బహుమతి రూ.5 వేలు షీల్డును నాయకుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూరం దామోదర్‌రెడ్డి, బయ్య మొగిలి, రఘునాథ్‌రెడ్డి, పుట్ట శ్రీనివాస్, తిరుపతి, సతీశ్, రాహుల్, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## నియామకం

లక్షెట్టిపేట, జూన్ 15 : రైతు సంక్షేమ సేవ సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జిగా పట్టణానికి చెందిన దాసరి తిరుపతి వర్మ నియామకమైనట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొగిలి కిరణ్ తెలిపారు.

## నేడు చలో కలెక్టరేట్

బెల్లంపల్లి, జూన్ 15: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బెల్లంపల్లి ఆటో డ్రైవర్లు, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు యూనియన్ మంచిర్యాల జిల్లా జేఏసీ అధ్యక్షుడు కట్ట రామ్‌కుమార్ తెలిపారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఆటో డ్రైవర్లతో కలిసి మాట్లాడారు. కాంటా చౌరస్తాలో సింగరేణి అన్వేషణ విభాగం ప్రహరీని ఆనుకుని ఉన్న స్థలాన్ని ఆటో డ్రైవర్లకు భోజన వస తి, మీటింగ్ హాల్ ఏర్పాటు చేసుకోవడానికి కేటాయించాలని కోరారు. పట్టణంలో ఉన్న పలు ఆటో స్టాండ్ స్థలాలు కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పల్లెటూరి బస్టాండ్ వెనుక ప్రస్తుత ఆటో స్టాండ్‌ను కొంతమంది కబ్జా చేయడానికి యత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ స్థలాన్ని ఆటో యూనియన్‌కు కేటాయించాలని కోరారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక పోటీలు

లక్షెట్టిపేట, జూన్ 15 : క్రీడా పాఠశాలలో ప్రవేశ ఎంపిక పోటీలు 2025–26 విద్యా సంవత్సరానికి గాను నాలుగవ తరగతిలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థులకు ఈ నెల 16 నుంచి 19 వరకు మం డల స్థాయిలో, 23 నుంచి 26 వరకు జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి జీ శైలజ ఆదివారం తెలిపారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తప్పనిసరిగా తేదీ 01-09-2016 నుంచి 31-08-2017 మధ్య జన్మించిన వారు మాత్రమే అర్హులని మరిన్ని వివరాలకు వ్యాయామ ఉపాధ్యాయుడు కె. రామ్మోహన్ రావును 9441634654 సంప్రదించాలని తెలిపారు.

## డిగ్రీ చివరి విడుత అడ్మిషన్లు ప్రారంభం

బెల్లంపల్లి జూన్ 15 : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ నోటిఫికేషన్ ప్రకారం మూడవ, చివరి విడుత డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, దోస్త్ కో ఆర్డినేటర్ మేడ తిరుపతి తెలిపారు. ఇప్పటికే రెండు విడుతల్లో డిగ్రీ సీట్ల కేటాయింపు జరగగా ప్రస్తుతం డిగ్రీ ప్రవేశానికి చివరి అవకాశం అందుబాటులో ఉందని పేర్కొన్నారు. అన్ని హంగులతో కొనసాగుతున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత 2025–26 విద్యా సంవత్సరంలో నూతన కోర్సులు ప్రారంభమయ్యాయని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని కోరారు. దోస్త్ వెబ్‌సైట్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను అందజేస్తున్నామని తెలిపారు. మూడవ, చివరి విడుత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని, ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ ఎంపీసీ, బీజెడ్సీ కోర్సులతో పాటు ఈ ఏడాది కొత్తగా బీకాం 'బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ ఇన్సూరెన్స్', బీకాం టాక్సేషన్ అందుబాటులో ఉన్నాయని వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్, తెలిపారు. డిగ్రీ అడ్మిషన్ దోస్త్ సందేహాలకు 9959269975 ని సంప్రదించాలని తెలిపారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

లక్షెట్టిపేట, జూన్ 15 : గ్రామాల్లో రోగులకు తగు జాగ్రత్తలతో మెరు గైన సేవలందించాలని ఆర్ఎంపీల సంఘం జిల్లా నూతన అధ్యక్షుడు మేడిపల్లి విజయ్ అన్నారు స్థానిక ఆర్ఎంపీ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన ఎన్నికలలో విజయం సాధించిన ఆయన మాట్లా డుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఫస్ట్ ఎయిడ్, చిన్న వైద్య సేవలందిం చాలన్నారు. ఇంజక్షన్లు ఇవ్వడం, ఆపరేషన్లు చేయవద్దన్నారు. పెద్ద పెద్ద చికిత్సలు చేస్తే ఆర్ఎంపీలను తమ సంఘం నుంచి బహిష్కరిస్తామ న్నారు. చట్ట రీత్యా శిక్షలకు గురవుతారని హెచ్చరించారు. ఎన్నికల్లో కార్యనిర్వహక అధ్యక్షుడిగా కొప్పుల లక్ష్మణ్, గౌరవాధ్యక్షుడిగా బీఆర్ బెంజిమెన్, ఉపాధ్యక్షులుగా రాము చారి, రామచందర్ జనరల్ సెక్ర టరీగా ఎగుడ రాయమల్లు ఎన్నికయ్యారు.

## యువకుడి ఆత్మహత్య

- వివాహిత ఇంటి ఎదుట మృతదేహంతో ఆందోళన

దేవి ప్రశాంత్ (ఫైల్)

సముదాయిస్తున్న రూరల్ సీఐ అశోక్

హాజీపూర్, జూన్ 15 : మంచి ర్యాల మున్సి పల్ కార్పొరేషన్ పరిధిలోని గుడిపేటకు చెందిన దేవి ప్రశాంత్ (28) ఉరివేసుకొని ఆత్మ హత్యకు పాల్పడిన సంఘటన ముల్కల్లలో ఉద్రిక్తతకు దారి తీసింది..సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గుడిపేటకు చెందిన దేవి ప్రశాంత్ (28) బీటెక్ పూర్తి చేసి అంబులెన్స్ డ్రైవర్‌గా పని చేసు కుంటున్నాడు. ప్రశాంత్‌కు మూడేళ్లుగా ముల్కల్ల గ్రామానికి చెందిన ఓ వివాహితతో ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. మూడు నెలల క్రితం వివాహిత తన కుమారుడితోపాటు, ప్రశాంత్‌తో కలిసి హైదరాబాద్‌కు పారిపోయారు. వివాహిత భర్తతో పాటు కుటుంబసభ్యులు పంచాయతీ నిర్వహించగా కుమారుడిని అప్పగించింది. వివాహిత, ప్రశాంత్ తిరిగి ఎవరి ఇంటికి వారు వచ్చారు. వారం క్రితం వీరిద్దరు మరోసారి హైదరాబాద్‌కు పారిపో యారు. వివాహిత కుటుంబ సభ్యులు హాజీపూర్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు పెట్టారు. వివాహిత గురువారం ఇంటికి వచ్చింది. ప్రశాంత్ గ్రామానికి రాకుండా మంచిర్యాల, హాజీపూర్ ప్రాంతాల్లో ఉంటూ పరిస్థితిని గమనించి తిరిగి హైదరాబాద్‌కు వెళ్లిపోయాడు. శని వారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్‌లోని ఉప్పల్ పోలీస్ స్టేషన్ నుంచి ఫోన్ రావడంతో ప్రశాంత్ సోదరుడు రాజశేఖర్‌తో కుటుంబ సభ్యులు హుటాహుటిన హైదరాబాద్‌కు వెళ్లి ప్రశాంత్ గదిలో చూడగా విగత జీవిగా పడి ఉన్నాడు. తమ కుమారుడి మృతిపైన అనుమానం ఉందని, వివాహిత కుటుంబసభ్యులే కారణమని ఆరోపించారు. ఆది వారం పోస్ట్‌మార్టం అనంతరం అంబులెన్స్‌లో ప్రశాంత్ మృతదేహాన్ని గుడిపేటకు తీసుకురాగా తోటి అంబులెన్స్ డ్రైవర్లు సంతాప సూచ కంగా అంబులెన్స్‌లతో ర్యాలీ తీశారు. మృతుడి కుటుంబ సభ్యులపై వివాహిత కుటుంబ సభ్యులు దాడికి దిగారు. దీంతో ఆగ్రహంతో ప్రశాంత్ మృత దేహాన్ని వివాహిత తల్లిదండ్రుల ఇంటి ఎదుట ఉంచి ఆందోళన చేశారు. ఇంట్లోకి వెళ్లి వస్తువులను చిందరవందర చేశారు. మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్, రూరల్ సీఐ ఆకుల అశోక్, లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, లక్షెట్టిపేట ఎస్ఐ గోపతి సురేశ్ అక్కడికి చేరుకొని మాట్లాడారు. ఫిర్యాదు చేస్తే నిందితులపై కేసు నమోదు చేస్తామని తెలుపడంతో మృతుడి కుటుంబసభ్యులు శాంతించారు.

## 17నుంచి ఈసెట్ కౌన్సెలింగ్

బెల్లంపల్లి, జూన్ 15: ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఈసెట్–205 కౌన్సెలింగ్ ప్రక్రియ ఈనెల 17 నుంచి ప్రారంభమవుతుందని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, కౌన్సెలింగ్ అధ్యయన కేంద్రం కో ఆర్డినేటర్ దేవేందర్ రెడ్డి తెలిపారు. మొదటి దశ కౌన్సెలింగ్ జూన్ 14 నుంచి 18 వరకు విద్యార్థులు అధికారిక వెబ్ సైట్ లో రిజిస్టర్ చేసుకుని తమ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. స్లాట్ బుక్ చేసిన అభ్యర్థులు జూన్ 17 నుంచి 19 వరకు కౌన్సెలింగ్ కేంద్రంలో హాజరై తమ ధ్రువపత్రాల పరిశీలించుకోవాలని తెలిపారు. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం, అభ్యర్థులు తమ కోర్సులు, కాలేజీల ఎంపికను జూన్ 21 లోపు ఫ్రీజ్ చేసుకోవాలని సూచించారు. ఆప్షన్ ఫ్రీజింగ్ పూర్తైన అనంతరం, సీటు కేటాయింపు ఫలితాలు త్వరలో ప్రకటించబడతాయని పేర్కొన్నారు. అభ్యర్థులు అలాట్ అయిన కళాశాలలో నిర్ణీత తేదీలోగా రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు అధికారిక వెబ్ సైట్ https://tgecet.nic.in ను సందర్శించి తాజా సమాచారం తెలుసుకోవచ్చని తెలిపారు.

# సింగరేణిలో పైపులైన్ ద్వారా గ్యాస్ సరఫరా

- సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేస్తున్న ఎంఎన్‌జీఎల్ సంస్థ
- శ్రీరాంపూర్ డివిజన్‌లో విస్తృత పర్యటన
- కార్మిక నివాస గృహాలు, భారీ యంత్రాలకు గ్యాస్ వినియోగంపై సమాలోచన
- ఇది సాధ్యమైతే సంస్థపై తగ్గనున్న ఆర్థిక భారం

భారీ యంత్రాలకు గ్యాస్ వినియోగంపై సమీక్షిస్తున్న సింగరేణి అధికారులు, ఎంఎన్‌జీఎల్ ప్రతినిధులు

సీసీసీ నస్పూర్, జూన్ 15: సింగరేణి యాజ మాన్యం ఖర్చులు తగ్గించుకోవడానికి రక రకాల మార్గాలను అన్వేషిస్తోంది. భూగర్భ గనులతో నష్టాలు వస్తున్నప్పటికి, ఓపెన్‌కాస్ట్ గనులతో ఆ నష్టాలను పూడ్చుకుంటున్నది. ఇక సంస్థలో ఇతరాత్ర ఖర్చులు మాత్రం తడి సిమోపెడవుతున్నాయి. ఖర్చులను తగ్గించుకో వడానికి కొత్త కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికే చాలా వరకు దుబార ఖర్చులపై ఫోకస్ పెట్టి తగ్గించారు. సింగరేణి సోలార్ ప్లాంట్లు పెట్టి కార్మికుల క్వార్టర్లకు తక్కువ ఖర్చుతో విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా మిగులు విద్యుత్‌ను ప్రభుత్వానికి అమ్మకాలు చేపడుతూ లాభాలు గడిస్తుంది. మరికొన్నింటిపై ప్రత్యేక దృష్టిసారించి, ఖర్చులు తగ్గించడానికి పలు మార్గాలపై దృష్టిని కేంద్రీకరించారు. ఇందులో భాగంగా సింగరేణి సంస్థలో పైపులైన్ ద్వారా గ్యాస్ సర ఫరాకు సన్నాహాలు మొదలు పెట్టారు. అటు భారీ యంత్రాలకు మరియు సింగరేణి కార్మి కుల నివాస గృహాలకు పైపులైన్ ద్వారా గ్యాస్‌ను అందించడానికి ప్రయత్నాలు చేస్తు న్నారు. సింగరేణిలో మొట్టమొదటి సారిగా ప్రయోగాత్మకంగా రామగుండం–1, శ్రీరాం పూర్ ఏరియాలకు సుమారు 16 వేల మంది కార్మికులు, అధికారుల కుటుంబాలకు నాచు రల్ గ్యాస్ సరఫరా చేస్తే సింగరేణిపై చాలా వరకు ఆర్థిక భారం తగ్గనుంది.

**పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా..**

సింగరేణి కార్మికులకు యాజమాన్యం ఉచి తంగా గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తుంది. ముందుగా గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేసి బిల్లు పెట్టుకుంటే తమ వేతనాల్లో జమ చేస్తుంది. అయితే కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధరలను పెంచుకుంటూ పోతుంది. ఇప్పటికే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.927 వరకు పెరిగింది. కార్మికులకు సబ్సిడీ అందిం చడం వల్ల కేంద్రం ధరలు పెంచినప్పుడల్లా సంస్థపై ఆర్థిక భారం పడుతుంది. మరోవైపు సింగరేణి బొగ్గు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషి స్తున్న భారీ యంత్రాలు నడిపేందుకు యాజ మాన్యం కోట్లాది రూపాయలు డీజిల్, పెట్రో ల్‌కు ఖర్చు చేస్తున్నది. ఓపెన్‌కాస్టు గనుల్లో బంకులను ఏర్పాటు చేసి వాహనాలకు సర ఫరా చేస్తున్నది. ఇందుకు బదులు గాపర్యావ రణ హితమైనా నాచురల్ గ్యాస్ వినియోగంపై అధ్యాయనం చేస్తున్నారు.

**శ్రీరాంపూర్‌లో ఎంఎన్‌జీఎల్ సంస్థ పర్యటన..**

శ్రీరాంపూర్‌లో మహారాష్ట్ర నాచురల్ గ్యాస్ లిమిటెడ్(ఎంఎన్‌జీఎల్) సంస్థ ప్రతినిధులు, సింగరేణి అధికారులతో కలిసి ఇటీవల శ్రీరాం పూర్ డివిజన్‌లో పర్యటించారు. గ్యాస్ వినియోగంపై పరిశీలన కమిటీ డైరెక్టర్ మేజర్ శంకర్ కరాజాగీ ఆధ్వర్యంలో సభ్యులు ఎస్‌కే సింగ్, సుజిత్ రాయికర్, అమోల్ హట్టి, తది తరులు నస్పూర్‌కాలనీలోని సింగరేణి జీటీ హాస్టల్ వెనుకభాగంలో ఉన్న రెండు ఎకరాల ఖాళీ స్థలంతో పాటు పలు ప్రాంతాలను సంద ర్శించారు. ఈ ప్రాంతంలో విస్తృతంగా పర్య టించి గ్యాస్ సరఫరాలకు అనుకూలంగా ఉండే ఏరియాలను పరిశీలించారు. నస్పూర్ కాలనీ కేంద్రంగా సీసీసీ టౌన్‌షిప్, షిర్కే, ఆర్ కే–5కాలనీ, నాగార్జునకాలనీల్లో సింగరేణి కార్మికుల నివాసాలు దాదాపు 4000 వరకు ఉంటాయి. వీటికి పైపులైన్ ద్వారా అందించే గ్యాస్ వినియోగంపై స్థానిక అధికారులతో కలిసి సమాలోచనలు చేశారు. ఓపెన్‌కాస్ట్ గని, జైపూర్ ఎస్టీపీపీలను సందర్శించి, గ్యాస్ వినియోగం సాధ్యసాధ్యాలపై సమగ్రంగా అధ్యయనం చేస్తున్నారు. కార్మికుల నివాసాలతో పాటు భారీ యంత్రాలకు పైపులైన్ ద్వారా గ్యాస్ సరఫరా చేయడం సాధ్యమైతే సింగరేణి సంస్థపై ఆర్థిక భారం తగ్గనుంది.

**కుందన్‌పల్లి నుంచి సరఫరాకు ఏర్పాట్లు..**

అధ్యాయన కమిటీ సభ్యులు ఓకే చెబితే తెలం గాణలో మొట్టమొదటి సారిగా సింగరేణి సంస్థలో పైప్‌లైన్ ద్వారా నాచురల్ గ్యాస్ సర ఫరా కానుంది. మహారాష్ట్రకు చెందిన మహా రాష్ట్ర నాచురల్ గ్యాస్ లిమిటెడ్(ఎంఎన్‌జీ ఎల్) సంస్థ కుందన్‌పల్లి కేంద్రంగా అటు గోదావరిఖనికి, ఇటు శ్రీరాంపూర్‌తో పాటు ఎస్టీపీపీకి పైప్‌లైన్ ద్వారా గ్యాస్‌ను సరఫరా చేయనుంది. కుందన్‌పల్లిలోని ఇంధన శాఖ నిల్వ కేంద్రం ఉంది. ఇక్కడి వరకు రైల్వే లైన్ అందుబాటులో ఉండడం.. మహారాష్ట్ర నుంచి గ్యాస్‌ను తీసుకురావడం ఎంఎన్‌జీఎల్ సంస్థ కు కలిసివస్తుంది. కుందన్‌పల్లి నుంచి గోదావ రిఖని ప్రాంతం దగ్గరగా ఉంటుంది కాబట్టి ఆర్‌జీ ఏరియా, శ్రీరాంపూర్ ఏరియాలకు పైప్ లైన్ ద్వారా నాచురల్ గ్యాస్‌ను తీసుకువచ్చి సింగరేణికి అందించడం సులభమవుతుంది.

### గ్యాస్ సరఫరాపై సమగ్ర అధ్యయనం

సింగరేణిలోని ఓసీపీల్లో డీజిల్, పెట్రోల్‌తో భారీ యంత్రాలు నడుస్తు న్నాయి. ఇంధనాల విని యోగాన్ని తగ్గించి, పర్యా వరణహితం దిశగా యాజమాన్యం ఏర్పాట్లు చేస్తుంది. నాచురల్ గ్యాస్ వాడకంపై కమిటీ లోని బృందం సభ్యులు సమగ్రంగా అధ్యా యనం చేస్తున్నారు. ఈ విధానం ద్వారా కాలు ష్యాన్ని తగ్గించడంతో పాటు సంస్థకు ఆర్థి కంగా మేలు జరుగుతుంది. భారీ యంత్రా లకు ఉపయోగించే డీజిల్, పెట్రోల్‌కు బదులు నాచురల్ గ్యాస్ అందించాలని యాజ మాన్యం భావిస్తోంది. ఇందు కోసం గ్యాస్‌కు సంబంధించిన పరికరాలను పెట్టి నాచురల్ గ్యాస్ ద్వారా వాహనాలను నడిపించడానికి కమిటీ సభ్యులు క్షుణ్ణంగా అధ్యాయం చేస్తు న్నారు. పర్యావరణ పరిరక్షణకు నాచురల్ గ్యాస్ వాడకం ఎంతో ఉపయోగపడుతుంది.

**- ఎం. శ్రీనివాస్, శ్రీరాంపూర్ జీఎం**

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

సంద్రోన్‌పల్లిలో పత్రాలు అందజేస్తున్న ఎంపీ వివేక్, కలెక్టర్ కుమార్ దీపక్

మందమర్రిరూరల్, జూన్ 15 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందు తాయని రాష్ట్ర కార్మిక, ఉపాధి గనుల , భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివే కానంద అన్నారు. ఆదివారం మండలంలోని సంద్రోన్‌పల్లి లోని కేఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్ర మానికి కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, మండల తహసీల్దార్ సతీశ్‌తో కలిసి హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు. అనంతరం 419 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టా లను పంపిణీ చేశారు. 6 మంది లబ్ధిదారుల కుటుంబాలకు రైతు బీమా చెక్కులు అందించారు. అనంతరం సారంగపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజే శ్వర్, ఆర్ఐ గణపతి, వ్యవసాయాధికారి కిరణ్మయి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థను కాపాడుకుంటేనే భవిష్యత్

మందమర్రి, జూన్ 15: సింగరేణి సంస్థను కాపాడుకుంటేనే పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గానికి భవిష్యత్ ఉంటుందని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ అన్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మందమర్రి పట్టణంలో బీ1 కార్యాలయం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి వివేక్‌ను ఏఐటీయుసీ, ఐఎన్‌టీయుసీ నాయకులు సన్మానించారు. అనంతరం మందమర్రి పట్టణానికి చెందిన అఖిలేశ్ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా చికిత్స నిమిత్తం లక్షా ఎనభై వేల రూపాయల ఎల్వోసీని అందజేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారా మయ్య, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు బీ.వెంకట్రావ్, ఆయా యూనియన్ల నాయకులు సలేంద్ర సత్యనారాయణ, భీమనాథుని సుదర్శన్, నాయ కులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**-సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి**

సీసీసీ నస్పూర్, జూన్ 15: ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం నస్పూర్ నర్సయ్య భవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ నస్పూర్ మండల 3వ మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరికాలనీ షిర్క్ సెంటర్ నుండి నర్సయ్య భవన్ వరకు భారీ ర్యాలీ తీశారు. సీనియర్ నాయకుడు లచ్చిరెడ్డి పార్టీ జెండాను ఎగురవేశారు. డీకొండ మల్లయ్య అమరవీరుల స్తూపానికి పూలమాలలతో నివాళులర్పించారు. పార్టీ నాయకులు ఉమ, చిలుక రాంచందర్, మర్రి సందీప్, ఎండీ అప్రోజ్‌ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు ముఖ్యా అతిథులుగా హాజరైనా సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేని శంకర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో ఇచ్చిన హామీఅ మలు చేయడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు చలో కలెక్టరేట్

బెల్లంపల్లి, జూన్ 15: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బెల్లంపల్లి ఆటో డ్రైవర్లు, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు యూనియన్ మంచిర్యాల జిల్లా జేఏసీ అధ్యక్షుడు కట్ట రామ్‌కుమార్ తెలిపారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఆటో డ్రైవర్లతో కలిసి మాట్లాడారు. కాంటా చౌరస్తాలో సింగరేణి అన్వేషణ విభాగం ప్రహరీని ఆనుకుని ఉన్న స్థలాన్ని ఆటో డ్రైవర్లకు భోజన వస తి, మీటింగ్ హాల్ ఏర్పాటు చేసుకోవడానికి కేటాయించాలని కోరారు. పట్టణంలో ఉన్న పలు ఆటో స్టాండ్ స్థలాలు కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పల్లెటూరి బస్టాండ్ వెనుక ప్రస్తుత ఆటో స్టాండ్‌ను కొంతమంది కబ్జా చేయడానికి యత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ స్థలాన్ని ఆటో యూనియన్‌కు కేటాయించాలని కోరారు.

## దరఖాస్తుల ఆహ్వానం

నస్పూర్, జూన్ 15 : మంచిర్యాల పట్టణం లోని కాలేజీ రోడ్డులోని సాంఘి